


## విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంతో

# ఉన్నత స్థానానికి ఎదగాలి

## కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్

**శామ్, ఫిబ్రవరి09(కెరటం ప్రతినిధి)**

పాఠశాల విద్యార్థులు నిరంతరము కష్టపడి చదువుతూ సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంతో ఉన్నత స్థానానికి ఎదగాలని డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ ఆకాంక్షించారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్ట) భద్రాద్రి జిల్లా కమిటీ, జిల్లా విద్యా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం సెషన్‌లో ప్రారంభ సమావేశంలో జిల్లా పరీక్షల అధికారి ఎస్ మాధవ్ రావు పోటి పరీక్ష ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో పాల్గొనటం ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షల నిర్వహణ అనంతరం ముగింపు సమావేశం జరిగింది. ఎల్టా జిల్లా అధ్యక్షులు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ పాల్గొని మాట్లాడుతూ ... ఇంగ్లీష్ భాషతో పాటు అన్ని సబ్జెక్టులలో కూడా విషయ జ్ఞానం రాణించిన వారు ప్రపంచంలో ఎక్క డైనా ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నరని అన్నారు. సైబర్ నేరాలు బాగా జరుగుతున్న ఈ రోజుల్లో జాగ్రత్తగా ఉండాలని,




విద్యార్థులు సెల్ ఫోన్ ల కు దూరంగా ఉండాలని సూచించారు.

విశ్వ జ్ఞాన సముపార్జన చేసుకుంటూనే విద్యార్థులను తరగతి గది లో ఉన్నత స్థాయి కి తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం పెంచటంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎల్టా చేస్తున్న సెవలను అభినందించారు. ఎల్టా రాష్ట్ర స్తాయికి ఎంపిక కాబడిన పోటీ పరీక్షల విజేతలు స్పెల్ విజార్డ్‌లో ప్రథమ బహుమతి ఏ.రవళి జెడ్పీహెచ్ఎస్ మమిల్లవారి గూడెం అశ్వరావు పేట మండలం, ద్వితీయ బహుమతి కె. భవన్ కిశోర్ జెడ్పీహెచ్ఎస్ పాత పాల్వంచ పాల్వంచ మండలం సాధించారు. స్టోరీ టెల్లింగ్‌లో ప్రథమ – కె.ఆశా కేజీబీవీ అన్నపు రెడ్డి పల్లి అన్నపురెడ్డుపల్లీ మండలం, ద్వితీయ డి.చందన జెడ్పీహెచ్ఎస్ గుమ్మడి వల్లి ఆశ్వరావు పేట మండలం సాధించారు. విజేతలకు ప్రశంస పత్రం జ్ఞాపికలు, పాల్గొన్న 70 మందికి ప్రశంస పత్రాలు డీఎస్పీ అందచేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 1వ పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ ఏఎంవో రాజశేఖర్, ఎల్టా జిల్లా ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి, కోశాధికారి జహంగీర్ షరీఫ్, రాష్ట్ర కౌన్సిలర్ కైసర్ బేగం, ప్రముఖ వీ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ మహమూద్ పాష, న్యాయ నిర్ణేతలుగా రమాదేవి, జానకీ దేవీ, సాలుకు, తావుర్య, రాంచందర్ రావు, హరిబాబు, జయదాస్, సునీత, వెంకన్న, ప్రేమ్ కుమార్, మురలీధర్, ప్రశాంత్, సింగరేణి హెచ్ఎం సాయీ సుజాత పాల్గొన్నారు.



# ఆర్.నారాయణరావుకు ఘన సత్కారం

**శామ్, ఫిబ్రవరి09(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టి జిఎం ఆర్.నారాయణరావు పదోన్నతితో జనరల్ మేనేజర్ క్వాలిటీ డిపార్ట్మెంట్ కార్పొరేట్‌కు బదిలీ అవుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది అందరూ శ్రీ ఆర్ నారాయణ రావుని పుష్పగుచ్చం, శాలువాతో ఘనంగా







సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో ఆర్.నారాయణ రావు చేసిన కృషిని కొనియాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ ఆర్.నారాయణ రావు, డీజీఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, టిబిజికేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురళి, జి.సుధాకర్, ఫిట్ సెక్రెటరీ శేఖర్ బాబు, ఎం.శ్రావణ్ కుమార్ పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీస్ సిబ్బంది బి సుందర్ రావు, ఎన్.శ్రీనివాసరావు, ఎస్.అనూష, ఏ.కళ్యాణి, జె.లవన్ కుమార్, సిహెచ్ సాగర్, ఎస్‌డి రెహమాన్, రామల ప్రసాద్, చంద్రావతి పాల్గొన్నారు.

# అప్రకటిత కరెంట్ కోతతో రైతు కన్నీళ్లు

- సమస్య పరిష్కారం కోసం విద్యుత్ సబ్ స్టేషన్ లకు తాళాలు వేస్తాం
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, ఫిబ్రవరి09(కెరటం ప్రతినిధి)**



తెలంగాణలో వ్యవసాయ అవసరాల కోసం సక్రమంగా విద్యుత్ ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సమయానుకూలంగా కరెంట్ సరఫరా చేయకుండా కోతలు పెడుతూ, పక్క రాష్ట్రలకు పోయి 24 గంటల విద్యుత్ రైతులకు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని ఆయన తెలంగాణ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వ్యవసాయానికి కనిషం 6 గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదని రైతులు అంటున్నారని, ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే కరంటు సరిగా లేక వేసిన పంటలు ఎండుతున్నాయని రైతులు ఘోష పెడుతున్నారని ఆయన అన్నారు. విద్యుత్ కోతలు ఆగకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సబ్ స్టేషన్ లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించి తాళాలు వేసి రైతు బాధను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. రైతుల కష్టాలను తీర్చే క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నిలబడి పోరాటం చేస్తానని నాగా సీతారాములు అన్నారు.



# ట్రేడ్ లైసెన్స్ ఫీజులు రద్దు చేయాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, ఫిబ్రవరి09(కెరటం ప్రతినిధి)**

ట్రేడ్ లైసెన్స్ పేరుతో మున్సిపల్ సిబ్బంది అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజులు రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.గురువారం పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ ట్రేడ్ లైసెన్స్ పేరుతో నోటీసులు ఇస్తున్నారని,గత సంవత్సరం షాపులు ఏర్పాటు చేసుకున్న వారు కూడా 2019 నుండి డబ్బులు కట్టాలని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.ప్రతీ షాప్ కు హరితనిధి క్రింద సంవత్సరానికి 100 కట్టాలనడం ఏంటని ప్రశ్నించారు.గతంలో కట్టిన వారికి కూడా కట్టలేదని నోటీసులు జారీ చేశారని మా దృష్టికి వచ్చిందని తెలిపారు.బస్తీలో చిన్న చిన్న దుకాణాలు పెట్టుకున్న వారికి కూడా నోటీసులు ఇస్తున్నారని, ఒకవైపు వందల కోట్ల నిధులు తీసుకోచ్చమని ప్రకటనలు ఇస్తూ ఇంకోవైపు వేలకు వేలు వసూలు చేయడం సరైంది కాదని ఈ పద్దతి మార్చుకోవాలని హెచ్చరించారు. లేని యెడల భవిష్యత్తులో వ్యాపారులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్,ఆట శ్రీకాంత్, రాంబాబు, సరోజ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ పోటీలకు అనుమతి..

**శామ్, ఫిబ్రవరి09(కెరటం ప్రతినిధి)**

స్థానిక రుద్రంపూర్, గౌతమ్ పూర్ యువత అభిలాష్ క్రికెట్ టోర్నమెంట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ;తో అనుమతి ఇప్పించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్‌ను సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించి జనరల్ మేనేజర్ జక్కం రమేశ్‌తో మాట్లాడి ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 10 రోజుల వరకు అనుమతి ఇప్పించడం జరిగింది.